
DYNAMIC EDITION
# వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 2
సోమవారం, నవంబరు 20, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలుగు రాష్ట్రాల ఆలయాల్లో కార్తికశోభ

### నదుల్లో పుణ్యస్నానాలు..శివాలయాల్లో ప్రత్యేకపూజలు



అమరావతి: కార్తికశోభతో తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రాలు, శివాలయాలు కిటకిటలాడాయి. వేకువజాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో భక్తులు పుణ్యస్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, భద్రాచలం వేములవాడ తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెలకొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని పుష్కరఘాట్, కోటిలింగాల ఘాట్‌కు వేకువజాము నుంచే భక్తులు తరలివచ్చారు. శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



## బీజేపీని గెలిపిస్తే ఉచితంగా అయోధ్య యాత్ర చూపిస్తాం

జనగామ (వాయిస్ టుడే): బీజేపీని గెలిపిస్తే ఉచితంగా అయోధ్య యాత్ర చూపిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. జనగామలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. "అయోధ్య రామ మందిరం జనవరిలో ప్రాణ ప్రతిష్ట చేయబోతున్నారు. బీజేపీని గెలిపిస్తే ఉచితంగా అయోధ్య యాత్ర చేపిస్తాం. తెలంగాణలో బీజేపీ వస్తే అవినీతికి పాల్పడిన అందరినీ జైలుకు పంపుతాం. పార్లమెంట్ నిర్మించిన మోదీ దేశ గర్వాన్ని పెంచిన నాయకుడు. ప్రధాని మోదీ కృషితో చంద్రయాన్ ముద్దాడిన ఘనత మనది. మిషన్ కాకతీయ అంటేనే కమీషన్. 4 శాతం ముస్లిం రిజర్వేషన్ తీసేసి ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచుతాం. 2024లో మరోసారి మోదీని ప్రధానిని చేద్దాం." అని ప్రజలకు అమిత్ షా పిలుపునిచ్చారు.

### అధికారంలోకి వస్తే.. మూడు షుగర్ ఫ్యాక్టరీలను తిరిగి ప్రారంభిస్తాం

ఉత్తర తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రధాని మోడీ నెరవేర్చారని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్లలో బీజేపీ సకల జనుల సంకల్ప సభ నిర్వహించారు. ఎంపీ అరవింద్ కోట్లాడి పసుపు బోర్డు సాధించుకున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే నిజామాబాద్ జిల్లాలోని మూడు షుగర్ ఫ్యాకర్టీలను తిరిగి ప్రారంభిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు.

# ఆటో డ్రైవర్లకు శుభవార్త చెప్పిన సీఎం కేసీఆర్..

# ఫిట్‌నెస్ పన్ను రద్దు చేస్తామని ప్రకటన..!

తెలంగాణలోని ఆటో డ్రైవర్లకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభవార్త చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటోలకు సంబంధించిన ఫిట్‌నెస్ ఛార్జీలు, సర్టిఫికెట్ జారీలను మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎవరినీ వదలకుండా ప్రతి ఒక్కరికీ సహాయం చేశాం. ట్రాఫిక్ పోలీసులు పొద్దాక పొగలో ఉంటరు కాబట్టి శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటరు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క తెలంగాణలోనే 30శాతం అలవెన్స్ వారి వేతనంలో ఇస్తున్నాం. భారతదేశంలో హెూంగార్డులకు అత్యధిక వేతనం ఇచ్చే రాష్ట్రం తెలంగాణనే. ఎక్కడ కూడా ఇంత ఇవ్వరు' అన్నారు.

### కరీంనగర్‌కు నాకు ఏదో శ్రుతి ఉన్నది..

'ఆటోరిక్షా పోరగాళ్లు ఉన్నరు. వాళ్లకు నేను ఇవాళ శుభవార్త చెబుతున్నాను. వారికి ఆదాయం వచ్చే తక్కువ. నరేంద్ర మోదీ విపరీతంగా డీజిల్ ధర పెంచేటట్టు చేసిండు. దేశవ్యాప్తంగా ఆటో రిక్షా కార్మికుల దగ్గర ముక్కుపిండి పన్ను వసూలు చేస్తరు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాంగనే పన్ను రద్దు చేసిన. రూపాయి పన్ను లేదు. ఇప్పుడు వాళ్లకు ఏం బాధ ఉన్నదంటే. సంవత్సరానికి కోసారి ఫిట్‌నెస్ చేయించుకోవాలి. ఆ ఫిట్‌నెస్‌కు వెళితే రూ.700 ఛార్జి చేస్తరు. సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.500 ఛార్జీ వేస్తున్నరు. మొత్తం కలిపి రూ.1200 అవుతుంది. ఈ సారి బీఆర్ఎస్ గవర్నమెంట్ వస్తే ఫిట్‌నెస్ పన్నును రద్దు చేస్తమని ప్రకటిస్తున్నా. కరీంనగర్‌కు నాకు ఏదో శ్రుతి ఉన్నది. కరీంనగర్ భీముడు కమలాకర్ మొన్న అన్నడు. మీకు కరీంనగర్‌కు ఏదో లింక్ ఉన్నది సార్ అన్నడు. లింక్ అయితే ఉన్నదనుకో ఇక్కడి నుంచే పెళ్లి చేసుకున్న. కరీంనగర్ పిల్లనే పెళ్లి చేసుకున్న. నేను కరీంనగర్ ఎప్పుడు వచ్చినా ఏదో స్కీమ్ ప్రకటిస్తున్నా. తెలంగాణ రాష్ట్రంలోని ఆటో కార్మికులకు ఫిట్‌నెస్ ఛార్జి, సర్టిఫికెట్ ఛార్జీలను రద్దు చేస్తాం. తక్కువ ఆదాయం ఉన్న ప్రజలకు అందరికీ అన్నీ చేసుకుంటూ పోతున్నాం' అని సీఎం కేసీఆర్ అన్నారు.



## వచ్చే ఐదేండ్లలో యుద్ధ ప్రతిపాదికన ఇండ్లు కడుదాం: సీఎం కేసీఆర్

మానకొండూరు: వచ్చే ఐదేండ్లలో యుద్ధ ప్రతిపాదికన ఇండ్లు కడుదాం.. ఇల్లు లేని మనిషి లేకుండా చేసుకుందాం అని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. మానకొండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ప్రసంగించారు.

తెలంగాణలో కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుంది కాబట్టి.. తాలుకాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెడుతాం. స్థానిక పిల్లలకు ఉద్యోగాలు, పనులు దొరుకుతాయి. ఇక ఇండ్లు లేని వారికి ఇండ్లు కట్టేది ఉంది. ఒక యుద్ధ ప్రతిపాదికన కడుదాం. డబుల్ బెడ్రూం ఇండ్లు కానీ, గృహలక్ష్మీ కానీ ఈ వచ్చే ఐదేండ్లలో ముమ్మరంగా కడుదాం. తెలంగాణలో వడ్లు ఎలా పండుతున్నాయో ఇండ్ల నిర్మాణం కూడా అట్లనే జరుతది వచ్చే ఐదేండ్లు. మనం పడితే గట్టిగ పడుతం కదా..? ఇండ్ల జాగాలు లేనోళ్లకు జాగాలు ఇప్పిద్దాం. సొంత జాగ ఉన్నోళ్లకు డబ్బులు ఇద్దాం. ఇల్లు లేని మనిషి లేకుండా చేసుకుందాం. ఒకటి తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్దాం అని కేసీఆర్ పేర్కొన్నారు.

మానకొండూరులో దళితులందరికీ దళితబంధు..

హుజురాబాద్‌లో పెట్టిన మాదిరిగానే మానకొండూరులో దళితులందరికీ ఒకేసారి ఇవ్వాలని బాలకిషన్ కోరారు. 80 వేల మెజార్టీతో గెలిపించండి.. గ్యారెంటీగా పెడుతాం. మొత్తం దళిత కుటుంబాలకు దళితబంధు ఇచ్చే బాధ్యత నాది. ఆ పథకం ఇవాళ కాంతులు నింపుతుంది దళితుల ఇండ్లలో. ఎన్నో రాష్ట్రాల నుంచి హుజరాబాద్‌కు వచ్చి ఆ పథకాన్ని పరిశీలిస్తున్నారు. మనం ఉదాహరణ అయ్యాం. మన స్కీంలు చాలా వరకు అట్లనే ఉన్నాయి. ఓట్లు అనగానే ఆగమాగం కాకుండా చెప్పుడు మాటలు వినకుండా, ఆలోచించి ఓటేయండి అని కేసీఆర్ సూచించారు.

## కేసీఆర్ మోడల్ అంటే బ్యారేజ్‌లు కుంగిపోవడమా?

మెదక్ (వాయిస్ టుడే): ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీనేనని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నర్సాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో రేవంత్ పాల్గొని కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే నాంపల్లి దగ్గరలోనో.. బిర్లా మందిర్ దగ్గరో కేసీఆర్ కుటుంబం బిచ్చ మెత్తుకునే వారని విమర్శించారు. కేసీఆర్ మోడల్ అంటే కుంగిపోయే బ్యారేజ్‌లా అంటూ ప్రశ్నించారు. పదేళ్లు ఏం చేశారో చెప్పకుండా కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను తిడితే ఉసురు తగులుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అరాచక రాజ్యమేలుతోందని.. కేసీఆర్‌ను ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో వంద కిలో మీటర్ల లోపల పాతిపెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

"కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తాం. కాంగ్రెస్ వస్తే రైతుబంధు బంద్ కాదు.. ఎకరాకు రూ.15 వేలు ఇస్తాం. కౌలు రైతులకు, భూమి లేని నిరుపేదలకు కూడా రూ.15 వేలు ఇస్తాం. 50 ఏళ్లు స్నేహం చేసిన మదన్‌రెడ్డిని మోసం చేసి టికెట్ వేరొకరికి ఇచ్చిన కేసీఆర్‌కు ప్రజలు ఓ లెక్కా. బీఆర్ఎస్ పాలనలో బంగారు తెలంగాణ కాలేదు. బొందల గడ్డ తెలంగాణగా మార్చారు. బెల్ట్ షాపుల్లో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపారు. పార్టీ మారిన నేతలను అసెంబ్లీ గేట్ దాటనివ్వొద్దు. దళితులకు భూములు పంపిణి చేసిన పార్టీ కాంగ్రెస్. నాగార్జున సాగర్ సహా పలు ప్రాజెక్టులు కట్టి రాష్ట్రంలో 70 లక్షల ఎకరాలకు కాంగ్రెస్ సాగు నీరు ఇచ్చింది. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ల కోసం చట్టం చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే." నని రేవంత్ వెల్లడించారు.





## కేసీఆర్ చెంపచెళ్లుమనే సమాధానం చెప్పాలి..

ఖమ్మం: జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం బీరోలులో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి మీరు గెలిపించిన ఎమ్మెల్యే అభివృద్ధి కోసం పార్టీ మారాను అని చెప్పారు.. మీ గ్రామంలో ఏం అభివృద్ధి చేశారు" అని ప్రశ్నించారు. అధికార పార్టీలో చేరి డబుల్ బెడ్ రూం ఇల్లు, దళిత బందు, కొత్త రేషన్ కార్డులు ఇచ్చారా అని నిలదీశారు. ఆయన స్వలాభం కోసం బీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌కు తొత్తుగా మారారని ఆరోపించారు. డబ్బు మదంతో, అధికార మదంతో విర్రవీగుతున్న ఆపద్ధర్మ ప్రభుత్వానికి, ఇందిరమ్మ రాజ్యానికి, ప్రజా పరిపాలనకు జరుగుతున్న యుద్ధం ఇదన్నారు. ఈ యుద్ధంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రెండు సార్లు తెలంగాణా ప్రజలకు మాయమాటలు చెప్పి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారని.. తెలంగాణా బిడ్డలకు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటీ చంద్రశేఖర్ రావు నెరవేర్చలేదని విమర్శించరు. కేసీఆర్ మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వచ్చి రెండు పర్యాయాలు చెయ్యలేకపోయాను.. ఇప్పుడు మళ్లీ గెలిపిస్తే అద్భుతాలు చేస్తాను అని చెపుతున్నారన్నారు. ఇలాంటి మాయమాటలు చెప్పే వ్యక్తిని నమ్ముదామా అని అన్నారు. "ప్రజాపాలన కోసం, ఇందిరమ్మ రాజ్యం కోసం, మీ శ్రీనన్న గెలుపు కోసం మీరందరూ యుద్ధం చేసి కేసీఆర్ చెంపచెళ్లు మనే సమాధానం చెప్పాలి" అని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు.

## విశాఖపట్నం ఫిష్ హార్బర్‌లో ఘోర అగ్నిప్రమాదం.. కాలిబూడిదైన 40 పడవలు..!



ఏపీ విశాఖపట్నం ఫిష్ హార్బర్‌లో ఆదివారం అర్ధరాత్రి ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో 40 పడవలు కాలిబూడిదయ్యాయి. ప్రమాదంలో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది పెద్ద ఎత్తున ఫైర్ టెండర్లను సంఘటనా స్థలానికి తరలించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత మంటలు చెలరేగాయి. ఆ తర్వాత సంఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొన్నారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. అయితే, ప్రమాదంలో సుమారు రూ.30కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు అంచనా అంచనా వేస్తున్నారు. దాదాపు 40 వరకు బోట్లు కాలిపోవడంతో మత్స్యకారులు కన్నీరుమన్నీరవుతున్నారు. అయితే, సముద్ర గాలులకు మంటలు భారీగా చెలరేగడంతో ఒకదానికి ఒకటి అంటుకున్నాయి. పలువురు బోట్లను సముద్రంలోకి తీసుకెళ్లడంతో కొంత నష్టం తగ్గిందని పలువురు మత్స్యకారులు పేర్కొన్నారు.



## కాంగ్రెస్ అంటేనే కుటుంబ పాలన: మోదీ

పాలి: కాంగ్రెస్ పార్టీ అవినీతి, బుజ్జగింపు రాజకీయాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విమర్శలు గుప్పించారు. కుటుంబ పాలనే ఆ పార్టీకి ముఖ్యమని అన్నారు. ఈనెల 25న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. రాజస్థాన్ లోని పాలిలో సోమవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే ప్రభుత్వం రాష్ట్రానికి అవసరమని అన్నారు. 21వ శతాబ్దంలో దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడంలో రాజస్థాన్ పాత్ర కీలకమని చెప్పారు. దురదృష్టవశాత్తూ కాంగ్రెస్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధి నిలిచిపోయిందన్నారు. బుజ్జగింపు రాజకీయాల కారణంగా గత ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోని విషయాన్ని ప్రజలు గమనించారని అన్నారు.



## సీఎం పదవిపై రేణుకా చౌదరి ఆసక్తికర వ్యాఖ్యలు

ఖమ్మం(వాయిస్ టుడే): ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు అడ్డు పడ్డా పదికి పది కాంగ్రెస్ గెలుస్తుందని మాజీ ఎంపీ రేణుకా చౌదరి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. "సీఎం పదవిని చాలా మంది ఆశిస్తారు... గెలిచి వచ్చిన వారి హక్కు ... హై కామాండ్ నిర్ణయం. కర్ణాటకలో డీకే శివరాం సీఎం అనుకున్నారు.... కానీ సిద్ధ రామయ్య సీఎం అయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యేంత సీట్లు కాంగ్రెస్‌కు వస్తాయి" అని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లతో నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారన్నారు. 18 ఏళ్ళ యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ అని అన్నారు. బీఆర్ఎస్ కొత్త సినిమాను ప్రజలు నమ్మరని.. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. "నన్ను ఆంధ్రాకు ఆహ్వానించారు... సంతోషం అనిపించింది" అని అన్నారు. ఓట్లకు డబ్బులు పంచి గెలుద్దాం అనుకునే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. అసమర్థ ప్రభుత్వాలు... ప్రజలను హింసించారని... మైనారిటీలు కాంగ్రెస్ వెంట ఉన్నారని మాజీ ఎంపీ అన్నారు.

# తెలంగాణ ఎన్నికలకు కొన్నిరోజులే.. బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ షురూ

హైదరాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈనెల 30న తెలంగాణ ఎన్నికలు, డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఈ నేపథ్యంలో పోలింగ్ – కౌంటింగ్‌కు ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతోంది. 14 లక్షల 40వేల బ్యాలెట్ పేపర్, 25 వేల పోస్టల్ బ్యాలెట్ ముద్రణ ప్రారంభమైంది. 26 వరకు హెూం ఓటింగ్, ఫెసిలిటేషన్ సెంట్రల్ ముగించాలని ప్రణాళికలు రూపొందించారు. కొత్త ఓటర్లు పెరగడంతో అదనంగా 299 పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. ఈసారి జరిగే కౌంటింగ్ కేంద్రాలను సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ పెంచింది. రాష్ట్ర వ్యాప్తంగా 35 వేలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేస్తోంది. లా అండ్ ఆర్డర్ విషయంలో సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రానికి 375 కేంద్ర కంపెనీల నుంచి 40 వేల వరకు సెంట్రల్ ఫోర్సెస్ రానున్నాయి. ఆయా రాజకీయ పార్టీలు ప్రచారంలో జోరు పెంచాయి. ఎమ్‌సీసీ వాయిలేషన్ కాకుండా స్పెషల్ అబ్జర్వర్ల నియామకం జరిగింది. సీఈసీ నిబంధనలు అతిక్రమిస్తే ఎవ్వరైనా ఉపేక్షించేది లేదని ఈసీఐ హెచ్చరించింది.



### సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

సమస్యాత్మక ప్రాంతాలపై ఎలక్షన్ కమిషన్ ప్రత్యేక దృష్టి పెట్టింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35 వేలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9వేలకు పైగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎలక్షన్ కమిషన్ గుర్తించింది. గ్రేటర్ హదరాబాద్‌లో 18 వందల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో మూడంచెల భద్రత, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ఐదు అంచెల భద్రత కల్పించనున్నారు. 5వందలకు పైగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్లు ఉండటంతో.. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద సెంట్రల్ ఫోర్సెస్‌తో పహారా నిర్వహించనున్నారు.



## సీఎం కేసీఆర్ ఎన్నికల వాహనం తనిఖీ..!

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచారానికి వినియోగిస్తున్న బస్సులో కేంద్ర ఎన్నికల బలగాలు సోమవారం తనిఖీలు నిర్వహించాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరులో నిర్వహించనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరవనున్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణానికి ప్రగతి రథం బస్సు వెళ్తున్న సమయంలో కరీంనగర్ జిల్లా గుండ్లపల్లి టోల్‌గేట్ వద్ద కేంద్ర బలగాలు నిర్వహించాయి. బస్సును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి బలగాలకు సిబ్బంది పూర్తిగా సహకరించారు. ఇదిలా ఉండగా.. సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ నాలుగు బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. మానకొండూరు, స్టేషన్‌ఘన్‌పూర్, నకిరేకల్, నల్గొండ నియోజకవర్గాల్లో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై ప్రసంగించనున్నారు.

## నగదు, మద్యం, డ్రగ్స్ పట్టివేతలో తెలంగాణ ఫస్ట్.. సీఈసీ ప్రకటన

న్యూఢిల్లీ: దేశంలో ఐదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. చత్తీస్‌గఢ్, మిజోరాం, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఇప్పటికే విడతల వారిగా పోలింగ్ జరిగింది. మరో రెండు రాష్ట్రాలు తెలంగాణ, రాజస్థాన్‌లో త్వరలో పోలింగ్ జరుగనుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయా రాష్ట్రాల్లో నగదు, మద్యం ఏరులైపారుతోంది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు రాజకీయ పార్టీలు నగదు, మద్యాన్ని పంపిణీ చేస్తున్నాయి. దీనిపై దృష్టి సారించిన కేంద్ర ఎన్నికల సంఘం అనేక ప్రాంతాల్లో రహస్యంగా తరలిస్తున్న నగదు, మద్యాన్ని పట్టుకుంది. అయితే ఏ రాష్ట్రాల్లో ఎంత డబ్బు, మద్యం పట్టుబడిందనే విషయాన్ని సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది.




## మోసకారి ఎవరైనా ఉంటే అది కేసీఆర్


మహబూబ్‌నగర్: బీజేపీ అభ్యర్థి మిథున్ రెడ్డి ప్రచార ర్యాలీ, కార్నర్ మీటింగ్‌లో ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలమూరు ఎంపీగా సీఎం కేసీఆర్ ఉన్నప్పుడే తెలంగాణా బిల్లు పాస్ అయ్యిందని.. కానీ ఇక్కడి మహిళలు, ప్రజల పేదరికం అట్లే ఉందని విమర్శించారు. మోసకారి ఎవరైనా ఉంటే అది కేసీఆర్ అని వ్యాఖ్యలు చేశారు. ఎన్నో మోసపు మాటలు చెప్పి పదేళ్లు మోసం చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. "మీ ఆశీర్వాదంతో బీజేపీ అధికారంలోకి వస్తే.. మీకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తాము. ఉద్యోగాల పేరుతో 30 లక్షల యువతను మోసం చేసి.. నోటిఫికేషన్‌లు ఇచ్చి పేపర్‌లు లీక్ చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రతీ ఆరు నెలలకు ఒకసారి నోటిఫికేషన్.. జాబ్ కాలెండర్ ప్రకారం భర్తీ చేస్తాం. మమ్మల్ని ఆశీర్వదించండి.. కిలో తరుగు లేకుండా మీ ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం" అని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు.



## స్కిల్ కేసులో చంద్రబాబుకు బెయిల్

### 28న రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదు
### 30న ఏసీబీ కోర్టు ముందు చంద్రబాబు హాజరు కావాలి

వెలగపూడి : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరైంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ టి. మల్లికార్జున్‌రావు తీర్పు వెల్లడించారు. ఈ నెల 28న రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే ఈ నెల 30న ఏసీబీ కోర్టు ముందు చంద్రబాబు హాజరుకావాలని ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై వాదనలు గురువారం (ఈనెల 17న) ముగియడంతో తీర్పును ఉన్నత న్యాయస్థానం రిజర్వు చేసింది. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, దమ్మాలపాటి శ్రీనివాస్ సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. తాజాగా సోమవారం బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పును వెలువరించింది.



మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబు హైదరాబాద్ వెళ్లి ర్యాలీ నిర్వహించి, కోర్టు షరతులను ఉల్లంఘించారు. బేగంపేట పోలీసులు ఆయనపై కేసు నమోదుచేశారు. ఈ కేసులో ఇతర నిందితులకు బెయిల్ మంజూరయిందన్న కారణంతో పిటిషనర్‌కు బెయిల్ ఇవ్వాలని న్యాయవాదులు కోరడం సరికాదు. అందువల్ల బెయిల్ పిటిషన్‌ను కొట్టేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది.

## హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్యకు తీవ్ర అస్వస్థత

హైదరాబాద్ (వాయిస్ టుడే): హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్య అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను అపోలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. సోమవారం బషీర్‌బాగ్ పాత సీపీ కార్యాలయంలో ఉండగా సీపీ సందీప్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే గుర్తించిన అధికారులు సీపీని హుటాహుటిన హైదర్‌గూడలోని అపోలో ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అపోలో వైద్యులు సీపీకి చికిత్స అందజేస్తున్నారు. మరికొద్దిసేపట్లో సీపీ ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం తెలిసే అవకాశం ఉంది.




# కర్ణాటకలో ఐదు గ్యారంటీలకే దిక్కు లేదు... ఆరు గ్యారంటీలకు దిక్కు ఉంటుందా?



హైదరాబాద్: అధికారంలోకి రాగానే కేసీఆర్ సర్కార్ అవినీతిపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపిస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రానున్న వారం రోజుల్లో ప్రధాని మోదీ ఆరు సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ ప్రజల చేతిలోకి చిప్ప వస్తుందని అన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అవినీతికి మూల్యం తప్పదని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ, ఉప ఎన్నికల్లో డిపాజిట్ రాని కాంగ్రెస్‌కు బీజేపీని విమర్శించే హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అన్ని రకాల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఫీజులపై నియంత్రణ తీసుకొస్తామని... విద్య, వైద్య రంగాన్ని తీర్చి దిద్దుతామన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజల నెత్తిమీద భస్మాసుర హస్తమంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మేధావులు, కవులు, కళాకారులు ఆలోచన చేయాలన్నారు.

రైతులు సహా.. అన్ని వర్గాల నుంచి బీజేపీ మ్యానిఫెస్టోకు మంచి స్పందన వస్తోందని తెలిపారు. బీసీ, ఎస్సీలు బీజేపీ వెంట పూర్తిస్థాయిలో నడవబోతున్నారన్నారు. రైతుబంధును కొనసాగిస్తామని.. వరి పంటకు రూ.3,100 కనీస మద్దతు ధర ఇస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్ల కంటే ఎక్కువ అవసరం ఉండదని తెలిపారు. అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్ళ పట్టాలు ఇస్తామని.. దేశవాళీ ఆవులను రైతులకు ఇస్తామన్నారు. నాలుగు శాతం మతపరమైన రిజర్వేషన్లను ఎత్తేసి హైకోర్టు తీర్పును అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీవి ఆచరణ సాధ్యం కాని హామీలన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలకే దిక్కు లేదు. ఆరు గ్యారంటీలకు దిక్కు ఉంటుందా అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## తమిళనాడు గవర్నర్ రవిపై సుప్రీంకోర్టు సీరియస్

న్యూఢిల్లీ: తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను ఎందుకు క్లియర్ చేయలేదని అడిగింది. మూడేళ్లుగా గవర్నర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. 2020 నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, మూడేళ్ల నుంచి ఆయన ఏం చేస్తున్నారని సుప్రీం అడిగింది. ఇటీవల గవర్నర్ రవి తిప్పి పంపిన 10 బిల్లులను మళ్లీ రాష్ట్ర అసెంబ్లీలో పాస్ చేశారు. సీఎం స్టాలిన్ ప్రత్యేక సమావేశంలో ఆ బిల్లులకు మళ్లీ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దాంట్లో రెండు అన్నాడీఎంకే సర్కార్ సమయంలో పాస్ చేశారు.



తమిళనాడుతో పాటు పంజాబ్, కేరళ రాష్ట్రాలు దాఖలు చేసిన పిటీషన్లపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో తమిళనాడు గవర్నర్ వైఖరిని ప్రశ్నించారు. అసెంబ్లీలో మళ్లీ బిల్లులను పాస్ చేశారని, గవర్నర్‌కు పంపారని, ఆయన ఏం చేస్తారో చూద్దామని కోర్టు పేర్కొన్నది. ఈ కేసును మళ్లీ డిసెంబర్ ఒకటో తేదీకి వాయిదా వేశారు.

## పరాయి వాళ్ళ పెత్తనం మనకెందుకు

### బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ (వాయిస్ టుడే): నగరంలోని 38 వ డివిజన్ అరుంధతి నగర్ కాలోని దుబ్బ నుంచి బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నగరం లో బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్తు లు లోకల్ వారు కాదన్నారు. నగరం లో అభివృద్ధి శూన్యం అన్నారు. పరాయి వాళ్ళ పెత్తనం మనకెందుకు అని ప్రశ్నించారు. నగరంలో నేను ఎన్నో సంవత్సరాలనుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ కార్యక్రమాలు చేస్తూ ఎన్నో దేవాలయాల అభివృద్ధి కి సహకరించానని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అవినీతి తారాస్థాయి కి చేరింది. కుటుంబ పాలనా పోవాలంటే బీజేపీ కి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పలుపంచుకుంటాన్నారు. నగరంలో ఏన్నో సమస్యలు పేరుకుపోయాయి. 2014 లో డబుల్ బెడ్ రూమ్ లు అందచేస్తామని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వలేదు. పేదవారి సమస్యలను ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనాడూ పట్టించుకోలేదు. బీజేపీ మేనిఫెస్టో వచ్చాక ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. ఈ సారి బీజేపీ అభ్యర్థులని గెలిపిస్తామనే నమ్మకం ప్రజల్లో కల్గింది అన్నారు. 10సంవత్సరాల పాలనా లో నిరుద్యోగ సమస్యలు పట్టించుకోలేదరు. బీజేపీ ప్రభుత్వం గల్లీ నుంచి ఢిల్లీ వరకు జెండా ఎగరేస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్తులు టూరిస్ట్ నాయకులని అన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులుఅయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గడ్డం రాజు, శ్రీరామ్,కొండా ఆశన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,అసంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం,కరిపే గణేష్, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ప్రభుత్వ పథకాల అమలు బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుంది

బోధన్ (వాయిస్ టుడే): ప్రభుత్వ పథకాలు అమలు చేసే సత్తా బీఆర్ ఎస్ పార్టీకి మాత్రమే ఉందని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ సతీమణి ఆయేషా ఫాతిమా అన్నారు. బోధన్ పట్టణంలోని రాకాసిపేడ్, పాండుఫారం ప్రాంతాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండుచోట్ల జరిగిన కార్నర్ మీటింగ్ లకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేస్తూ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజల బాగోగులు తెలిసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించబోతున్నారని వెల్లడించారు. బోధన్ లో సైతం కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే షకీల్ అమీర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకొని పోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు 30వ తేదీన జరిగే పోలింగ్ రోజు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, నాయకులు తోకల గంగారెడ్డి, గంగాధర్ గౌడ్, రామకృష్ణ, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు పేదల జీవితాల్లో వెలుగు తీసుకొస్తాయన్న తుమ్మల

ఖమ్మం (వాయిస్ టుడే): ఖమ్మంలోని 50...51 డివిజన్స్‌లో మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వరరావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. ఖమ్మంలో అరాచకం రాజ్య మేలుతోందన్నారు. భూ కబ్జాలు పోలీస్ అక్రమ కేసులతో జనం విసుగెత్తి పోయారన్నారు. బెదిరించే వారి పేర్లు రాసుకోండి వారి సంగతి చూద్దామని తుమ్మల అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తాయన్నారు. ఆడబిడ్డల పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. ప్రజాస్వామ్య ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని తుమ్మల పిలుపునిచ్చారు.